నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 27, నవంబర్ 2023 పేజీలు: 04



# పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## యశస్విని రెడ్డి గెలిపించండి..: ఝాన్సీ-రాజేందర్ రెడ్డి



రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 26:

**పాలకుర్తి నియోజకవర్గం** నీ అభివృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఆదరించి ఓటు వేసి గెలిపించాలని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరా రు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని జగన్నాధ పల్లి ఊకల్ బాలాజీ తండా కటికల్లు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మిగతా 2లో..



# గెలుపు జోష్

## జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం
## వంశీకృష్ణ గెలుపునకు ప్రజల ఘన స్వాగతం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 26:

**నియోజకవర్గంలో** గెలుపు జోరు మీద కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామంలో దూసుకుపోతూ అశేష ప్రజా దారణ పొందుతూ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ ప్రజలకు దగ్గరవుతూ స్పీడ్ పెంచారు. ఆదివారం వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి, ఉలంపల్లి, కొండారెడ్డిపల్లి, ఎల్లమ్మ రంగాపూర్ గ్రామలలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిగతా 2లో..



# బాలరాజన్నకు తోడుగా కదిలిన తాండూరు ప్రజానీకం

- కన్నుల పండుగగా కారు ప్రచార జోరు
- అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ ఖాయం
- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా ముమ్మర ప్రచారం



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి- (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 26,

**అచ్చంపేట నియోజకవర్గంలో** కారు ప్రచార స్పీడు పెంచి ప్రజలలోకి వెళ్తూ గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి గడప గడప తిరుగుతూ ప్రచార జోరు స్పీడును ముందుకు సాగిస్తున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో కొన్ని నలు మూలల అన్ని గ్రామాలు తిరుగుతూ ప్రచార మిగతా 2లో..









# పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. ప్రజాసేవ చేసేందుకు ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చామని అందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వచనలు అందించి ఆదరించి యశస్విని రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, నంగునూరు అశోక్, పెండ్లి మహేందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటల గోవర్ధన్ రెడ్డి, ఏసి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# గెలుపు జోష్..



(మొదటిపేజీ తరువాయి..)

అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ప్రజలు ఘన స్వాగతం ఎన్నికల ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. అచ్చంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. చిక్కుడు వంశీకృష్ణ కు మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అచ్చంపేట గడ్డపై వంశీకృష్ణ అన్నను గెలిపించుకొని తీర్థమని ప్రజలు జేజేలు కొడుతున్నారు. వలసవాది అయిన గువ్వల బాలరాజు ఈ నెల 30వ తేదీన మా ఓటు వేసి ఎక్కడి నుండి వచ్చాడు అక్కడికి వెళ్లే విధంగా తగిన గుణపాఠం చెప్పి తీరుతామని నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ముక్తకంఠంతో అంటున్నారు. వరుసగా మూడుసార్లు ఓటమి చవిచూసిన వంశీకృష్ణకు ఈ ఎన్నికల్లో ప్రజాదారణ ఎక్కువ ఉంది. ఏది ఏమైనా అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రజానీకం అంటున్నారు. కారు స్పీడులు తగ్గించేందుకు కాంగ్రెస్ నేతలు, పార్టీ కార్యకర్తలు, యువకులు, ఆయా గ్రామాల ప్రజలు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రతి ఒక్కరూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్స్ మెనూ పేస్ట్ ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ప్రచారంలో విస్తృతంగా ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. వలసవాదిని తరిమికొట్టేందుకు అచ్చంపేట ప్రజానీకం ఓట్ల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తూన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు వందలాదిగా పాల్గొన్నారు.





### ఎమ్మెల్యే అభ్యర్థి బాలరాజన్నకు తోడుగా కదిలిన

# తాడూరు ప్రజానీకం

(మొదటిపేజీ తరువాయి..)



జోరును పెంచుతూ ముందుకు సాగుతు న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అది వారం నియోజకవర్గం లోని ఉప్పునుంతల మం డల పరిధి తాడూరు గ్రామంలో పార్టీ నాయ కులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. కారు గుర్తుకే ఓటేద్దాం, ప్రజల సంక్షేమాన్ని అందించే ప్రభుత్వాన్ని గెలిపిద్దాం అని, మరో సారి రాష్ట్రంలో సీఎం కేసీఆర్, అచ్చంపేటలో నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజుకు గ్రామ ప్రజానీకం, నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పూల వర్షం గుపిస్తు, ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. మనం కలలగన్న విధంగా అచ్చంపేట ను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాపతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు, గ్రామ ప్రజలు వందలాదిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



# దేశ రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 26:

దేశ రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలని బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు నరుకుటి సంతోష్ అన్నారు. బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సాయి నగర్ లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. 1949వ సంవత్సరం నవంబరు 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుందని, అనంతరం 1950 జనవరి 26 నుంచి భారతలో రాజ్యాంగం అమల్లోకి వచ్చినందుకుగాను ప్రతి సంవత్సరం నవంబరు 26న దేశంలో రాజ్యాంగం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్, షెడ్యూల్స్‌లోని అంశాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుల మత జాతి వర్ణ



వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చట్టాలు ఏవైనా భారత రాజ్యాంగానికి లోబడి ఉంటాయని, సామాన్యుడికి ఏ సమస్య వచ్చినా ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. అధికారులు ప్రజలకు సేవ చేసే బాధ్యత రాజ్యాంగం కల్పించిందని ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూతం నరసింహా, నర్కుటి చలపతి, తూర్పాటి సతీష్, సాకేత్, చార్ల ముత్యాలమ్మ, రేవెల్లి నాగమ్మ నరుకుటి పద్మ, సంతోష్, తూర్పాటి రవళి తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వజ్రాయుధం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 26:

ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని, దానిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో యువ నాయకులు ఆదివారం పట్టణ కేంద్రంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ...మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు కీలకమన్నారు అన్నారు. ఓటుహక్కు రాజ్యాంగం కల్పించిన ఆయుధం అని,దాన్ని దుర్వినియోగం కానీయవద్దన్నారు. 100 శాతం ఓటు వేయడం ద్వారా 5 సంవత్సరాలపాటు మనల్ని పరిపాలించే సమర్థులైన నాయకులను ఎన్నుకోవచ్చునన్నారు. ప్రలోభాలకు గురై ఓటు హక్కును దుర్వినియోగం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యాదగిరి ప్రధాన కార్యదర్శి దిలీప్, ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, హనుమాన్ ప్రసాద్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా..

◆ అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి-దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 26

ఈనెల నవంబర్ 30 వ తేదీన జరగబోయే సర్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు గొడవలు జరగకుండా ఉండడానికి అమ్రాబాద్ మరియు పదర మండలాల్లో డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ట్రాయల్ రన్ నిర్వహించారు. ఈ నెల 29 మరియు 30వ తేదీలలో డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎస్సై వీరబాబు పాల్గొన్నారు.









# రాజ్యాంగ ఫలాలు అందరు పొందాలి

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి-దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 26

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంచాల పాండ్యన్ డిమాండ్ చేశారు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా మన్ననూర్ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..

నేటి ఫోకస్ న్యూస్, రాయపర్తి-నవంబర్ 26:

రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో అంబేద్క ర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్ ఐ దేశిని విజయ్ కుమార్, ఆ సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో అన్ని కార్యాలయంలో సంస్థల్లో విద్య సంస్థల్లో రాజ్యాంగ పీఠిక చదవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు మాచర్ల పరమేష్,ఐత మల్లేష్,ఐత కుమారస్వామి ఐత సాంబయ్య, అయిత యాకయ్య, బల్లెం యాదగిరి, ఐత లక్ష్మణ్, దాసరి శ్రీనివాస్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్ అయిత కర్ణాకర్, అయిత భాస్కర్ గౌరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# యువత భవిష్యత్తుకు భరోసా నాది:యశస్విని రెడ్డి

**దేవరుప్పుల (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 26:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తికి చేసింది ఏమీ లేదని.. అభివృద్ధి పేరిట కోట్ల రూపాయల కమిషన్లు దండుకున్నాడని.. ఓటమి తప్పదని 30 వేల మెజార్టీతో గెలవబోతున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరుప్పుల మండలంలోని మాదాపురం పొట్టిగుట్ట తండా దుబ్బ,తండా దేవుని గుట్టతండా, లగవతండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న యువతీ, యువకుల భవిష్యత్తుకు భరోసా నాది అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట మంత్రి ఎర్రబెల్లి కమిషన్లు దండుకోవడం తప్ప పాలకుర్తిలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. కుటుంబ పాలనకు చమరగీతం పాడాల్సిన అవసరం వచ్చిందన్నారు. మంత్రి




ఎర్రబెల్లి 15 సంవత్సరాలుగా పాలకుర్తి నియోజకవర్గాన్ని దోచుకుంటున్నాడని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే తనను ప్రశ్నిస్తారని ఉద్దేశంతో వారికి అండగా నిలబడటం లేదని అన్నారు. 30వ తేదీన చేతి గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించి, అఖండ మెజార్టీతో గెలివించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజానీకానికి మేలు చేకూరుతుందని ప్రతి ఒక్క సామాజిక వర్గం బాగుపడుతుందని అన్నారు. అనంతరం యశస్విని రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి

## ▪ బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 26:** పట్టణ కేంద్రంలోని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం లో భాగంగా ఆదివారం తొర్రూర్ పట్టణంలో 10,11,12,16 వార్డుల్లో బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన అందుతుంది అని కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే డబుల్ ఇంజన్ సర్కారు రావాలని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ గ్రాఫ్ రోజురోజుకూ పెరిగిపోతోంది అని నిన్న తొర్రూర్ పట్టణంలో బీజేపీ భారీ బైక్ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో జరుగడం నిదర్శనం అని తెలిపారు. ఈనెల 28వ తేదీన తొర్రూర్ పట్టణంలో బీజేపీ భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు 10,11,12,16, వార్డు నాయకులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,జలగం రవి,నూకల నవీన్, జగదీష్,రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



